క్లుప్తంగా..

ఏఎస్ఐకి నివాళి



ఆర్థికసాయం చేస్తున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్

సూర్యాపేట క్రైం : ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ అకాలంగా మృతి చెందిన జానకిరాములు మృతదేహానికి ఎస్పీ రాజేంద్రప్రసాద్ శనివారం నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పోలీసు సంక్షేమ నిధి నుంచి తక్షణ ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్, జిల్లా పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రుగౌడ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

వీరారెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలి

నాగారం : విప్లవోద్యమ నేత కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. యానాల వీరారెడ్డి 32వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని వీరారెడ్డి స్మారక స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, డివిజన్ కార్యదర్శి సంపెట కాశయ్య, జాజుల సామేలు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, బయ్యం లింగయ్య పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : పీడీఎస్‌యూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయ సాధనకు పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. యానాల వీరారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధనుష, మనీష, రాణి, సోనియ, రాజు, శివ, వంశీ, మురళి, కృష్ణ, జీవన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : ఫాసిజాన్ని వ్యతిరేకించడమే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకుడు యానాల వీరారెడ్డికి నిజమైన నివాళి అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. వీరారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, డివిజన్ ఉపాధ్యక్షుడు కేశబోయిన వంశీ, శివ, సందీప్ పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, మండల విద్యానోడల్ అధికారి, హెచ్‌ఎం డి.శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు పులిచింతల కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలక రమేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనోత్సాహం

- న్యూఇయర్‌కు ఘన స్వాగతం పలికిన ప్రజలు



సూర్యాపేటలో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొడుతున్న ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

సూర్యాపేట : కాల గమనంలో 2022 ప్రస్థానం ఇక ముగిసింది. నూతన ఏడాది 2023లోకి అడుగు పెట్టాం. సరికొత్త ఆలోచనలు, ఆశలతో ఏడాదంతా మంచి జరగాలని కోరుకుంటూ జిల్లా ప్రజలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత కేరింతలు, సెలబ్రేషన్లతో సందడి చేశారు. స్వీట్ హౌస్‌లు, చికెన్, మటన్ సెంటర్లు, మద్యం దుకాణాలు శనివారం మధ్యాహ్నం నుంచే రద్దీగా కనిపించాయి. హోటళ్లు, స్వీటు హౌస్‌లు ప్రత్యేక ఆఫర్లతో ముందుకు రావడంతో జనంతో కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

తుంగతుర్తి : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో కేక్‌కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి సోమనర్సయ్య, వర్దెల్లి శ్రీకాంత్, ఉమ, రేణుక, ప్రియాంక, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యూఇయర్ కేక్ కట్ చేశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.మల్లయ్య, ఉపాధ్యాయులు బి.వెంకటమల్లు, వీరేష్, రవీనా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచారు. చిన్నారులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ విపిన్‌కుమార్, ఉపాధ్యాయులు కె. చంద్రశేఖర్, యమున, రమ, రజిత, దీప, సోని పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమణారెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, సర్వేయర్ జోసఫ్, ప్రసన్న, కపిల్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని సేయింట్ పీటర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను శనివారం నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగారంలోని ప్రాథమిక పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న విద్యార్థులు



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి



అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు



సూర్యాపేటలో కలర్స్ కొనుగోలు చేస్తున్న మహిళలు



మద్దిరాలలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో..



తుంగతుర్తిలోని టీఆర్ఆర్ఎం పాఠశాలలో..



ఐస్ హబ్‌లో కేక్‌లు కొనుగోలు చేస్తున్న సూర్యాపేట వాసులు



సూర్యాపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది



సూర్యాపేటలోని జయ స్కూల్‌లో చిన్నారుల కేరింతలు..

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

అర్వపల్లి : పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో అర్వపల్లిలో యూత్‌కాంగ్రెస్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, నోముల నరేష్, మాదగాని విక్రం, నిమ్మల కుమార్, ప్రవీణ్, కె. మధు, అశోక్, జగదీష్ ఉన్నారు.

మద్దిరాల : యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా శనివారం పోలీసులు స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా తిరుమలగిరి యూత్ కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నరేష్ ఉన్నారు.

పెన్‌పహాడ్ : నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రగతి భవన్ ముట్టడికి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులను శనివారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఒగ్గు రవి, సైదులు, నాగయ్య, లక్ష్మణ్‌బాబు ఉన్నారు.

తుంగతుర్తి : రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామక ప్రక్రియలో అవకతవకలపై తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లకుండా శనివారం పోలీసులు ముందస్తుగా స్థానిక కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కొండ రాజు, వీరబోయిన గంగరాజు, సయ్యద్ ఉన్నారు.

నాగారం : పోలీస్ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రగతి భవన్ ముట్టడి తలపెట్టిన నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు మండల కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, ఎల్మకంటి సోమన్న ఉన్నారు.

హక్కులకు భంగం కలిగించొద్దు

నూతనకల్ : పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ నాయక్ అన్నారు. శనివారం మిర్యాలలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కులాలకు అతీతంగా కలిసిమెలసి జీవించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కనకటి సునీతవెంకన్న, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



మద్దిరాల : పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మద్దిరాల : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన పలువురు నల్లగొండలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, గ్రామశాఖ అధ్యక్షుడు వడ్లాణం మధుసూదన్, కొలగాని వెంకన్న, వల్లపు రమేష్, మల్యాల నర్సయ్య, వెంకట్‌రెడ్డి, పాలబిందెల శ్రీనివాస్, సాయిలు, నరేష్, పాక సోమలింగం, పాక సంజీవ, సురేష్, ముత్తయ్య, గజ్జి ఉపేందర్, మల్లయ్య, రమేష్, మహేష్, సందీప్ పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. శనివారం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, భూరెడ్డి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, గాడ్డుల లింగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. శనివారం రామన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల మల్లయ్య, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులుగా అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9న బీఎన్ శతజయంతి సభ

అర్వపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 9న జరిగే మాజీ ఎంపీ భీంరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి ఉత్సవ సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న, డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య కోరారు. శనివారం అర్వపల్లిలో శతజయంతి ఉత్సవ సభ పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ఎస్సారెస్పీ రెండోదశకు బీఎన్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, నలుగూరి రమేష్, వేముల పెదనర్సయ్య, ఆంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

డీటీఎఫ్ సెమినార్ కరపత్రాల ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సూర్యాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కె.యోగానంద అన్నారు. శనివారం మండలంలోని ఇస్తాళపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించారు.

పెన్‌పహాడ్ : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలో ఈ నెల 3న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దశరథ రామారావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించారు.

నూతనకల్ : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలో ఈ నెల 3న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించారు.

తుంగతుర్తి : ఈ నెల 3న సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సూర్యాపేటలో జరిగే డీటీఎఫ్ జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల బాధ్యులు షేక్.ఉమర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

నరేష్‌పై పీడీయాక్ట్ కేసు నమోదు చేయాలి

భానుపురి : అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వికారాబాద్ జిల్లాకు చెందిన బి.నరేష్‌పై పీడీయాక్ట్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ, భానుపురి అయ్యప్ప దీక్ష పరులు డిమాండ్ చేశారు. నరేష్ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారిపై అయ్యప్ప దేవాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం సీఐ రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు.

మద్దిరాల : అయ్యప్పస్వామిని దూషించిన బైరీ నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలో అయ్యప్పస్వాములు దంతాలపల్లి–సూర్యాపేట ప్రధాన రహదారిపై శనివారం ధర్నా చేశారు.

తిరుమలగిరి : అయ్యప్ప స్వామిని కించపరిచేలా మాట్లాడిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని అయ్యప్ప స్వాములు శనివారం తిరుమలగిరిలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఐ రాజేష్, ఎస్ఐ శివకుమార్‌కు పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈ నెల 2వ తేదీన వరంగల్‌కు చెందిన శరత్ మాక్స్ విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యామ్‌సుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డులు తీసుకురావాలని సూచించారు.

వరిసాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

చివ్వెంల : హైదరాబాద్‌కు చెందిన లయోలా అగ్రికల్చరల్ కళాశాల విద్యార్థులు గ్రామాల్లో వరిసాగుపై శనివారం మండల కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు. డ్రమ్ సీడ్, వరినారు ఎదుగుదల, పంట సస్యరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, ప్రవళిక, సౌమ్య, శరణ్య, వర్షారెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం

పెన్‌పహాడ్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని లయోలా కళాశాల విద్యార్థులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకం హస్త భూషణం అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, కృష్ణయ్య, విద్యార్థులు రాజేష్, రవిప్రకాష్, సంతోష్, శివనందు, బలరామ్, లయోలా అకాడమీ పీజీ కళాశాల విద్యార్థి సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నూతనకల్ : పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్. సీతారామయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పెన్షనర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి పెన్షనర్లకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా కార్యదర్శి నూకల సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, బంధు కృష్ణయ్య, తండు సత్యనారాయణ, మహ్మద్ జాన్, ఆలగడప సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

రేపు వైకుంఠ ఏకాదశి

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 2న నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలను విజయవంతం చేయాలని అర్చకుడు రామాచార్యులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 2న ఉత్తరద్వార దర్శనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న కూడారై ఉత్సవాలు, 14న గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయనతో పాటు ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

భానుపురి : జనవరి 2వ తేదీన ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఆలయంలోని పశ్చిమ భాగంలో ఏడు గోపురాలు, ఏడు ద్వారాలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యనిర్వహణాధికారి ఏరువ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వికాస తరంగిణి ఆండాళ్ గోష్ఠి కార్యకర్తలు భక్తులకు పలు రకాల సేవలు అందిస్తారని, భక్తులు వారికి సహకరించాలని కోరారు.